# శ్రీ తోట రామస్వామి

శ్రీ తోట రామస్వామి 1972 వ సంవత్సరం మార్చి 25 వ తేదీన శాసన పరిషత్తు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికై 1974 వ సంవత్సరం జూన్ 30 వ తేదీ వరకు ఆ పదవిలో కొనసాగారు.

వీరు 1906 వ సంవత్సరం డిసెంబరు 5 వ తేదీన తూర్పుగోదావరి జిల్లాలోని ఏలేశ్వరం గ్రామంలో జన్మించారు. మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాల నుండి బి.ఎ. పట్టాను పొందారు.

శ్రీ రామస్వామి రాజకీయ జీవితం 1928 వ సంవత్సరంలో తూర్పుగోదావరి జిల్లా బోర్డు ఉపాధ్యక్ష పదవితో ప్రారంభమైంది. వీరు 1940 వ సంవత్సరం నుండి సుమారు 15 సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చెరకు ఉత్పత్తి దార్ల సంఘంలో సభ్యులుగా, 1952 వ సంవత్సరం నుండి రెండు సంవత్సరముల పాటు ఇండియన్ షుగర్ కేన్ కమిటి సభ్యులుగా కూడా పనిచేసారు. 1959 నుండి 1964 సంవత్సరం వరకు తూర్పుగోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షులుగా, కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షులుగా పనిచేసారు.

వీరు 1952 వ సంవత్సరంలో పెద్దాపురం నియోజకవర్గం నుండి ఉమ్మడి మద్రాసు శాసన సభ్యుడిగా ఎన్నికైనారు. 1953 వ సంవత్సరం నుండి 1954 వ సంవత్సరం వరకు ఆంధ్ర శాసనసభ సభ్యుడిగా కొనసాగారు.

వీరు 1963 వ సంవత్సరం మార్చి 28 న శాసన సభ నియోజకవర్గం నుండి ఉప ఎన్నికద్వారా శాసన పరిషత్తుకు ఎన్నికై 1968 జూన్ 30 వ తేదీ వరకు తిరిగి 1968 జూలై 1 వ తేదీ నుండి 1974 వ సంవత్సరం జూన్ 30 వ తేదీ వరకు సభ్యులుగా కొనసాగారు.

వీరు 1968 వ సంవత్సరంలో తాత్కాలిక నియమావళి సమితి సభ్యులుగా ఉన్నారు.

శ్రీ తోట రామస్వామి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి, శ్రీ పి.వి. నరసింహారావు మంత్రి వర్గాలలో 1964 వ సంవత్సరం మే 24 వ తేదీ నుండి 1972 వ సంవత్సరం మార్చి 20 వ తేదీ వరకు సహకారం, మత్స్యాగారాలు, అబ్కారీ, అడవులు, పంచాయతీరాజ్, మరియు చిన్న మొత్తాల పొదుపు శాఖ మంత్రిగా పనిచేసారు.

శ్రీ రామస్వామి 1978 వ సంవత్సరంలో మరణించారు.